**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ**
**తేదీ : ఫిబ్రవరి 5, 2016**

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం: హీరో కంపెనీకి కేటాయించిన రేటుకే పేదలకు ఇసుక క్యూబిక్ మీటర్ 55రూ॥లకే కేటాయించాలని కోరుతూ...**

రాష్ట్రంలో సామాన్యులు గృహ నిర్మాణం చేసుకొనటానికి అనుకూలంగా ఇసుక ధరను క్యూబిక్ మీటరు రూ. 55/–లకు అందించాలని కోరుతున్నాము. చిత్తూరు జిల్లా బిఎన్ కండ్రిక మండలం కలత్తూర్ గ్రామ సమీపంలోని ఇసుక రీచ్‌ను హీరో కంపెనీకి క్యూబిక్ మీటర్ రూ. 55/–లకే టెండర్ లేకుండా కేటాయించారు. అంటే ఒక ట్రాక్టర్ ఇసుక రూ. 150/–లకే హీరో కంపెనీకి లభిస్తున్నది. కానీ ప్రస్తుతం సామాన్యులకు ట్రాక్టర్ ఇసుక కావాలంటే రూ. 2,500/–లనుండి రూ. 3,000/–లు చెల్లించాల్సి వస్తోంది. దీనివల్ల పేదలకు గృహ నిర్మాణం భారంగా మారింది.

ఈ నేపథ్యంలో పేదలకు ఇసుకను టెండర్లు లేకుండా హీరో కంపెనీకి ఇచ్చిన రేటుకే క్యూబిక్ మీటర్ రూ. 55/–లకు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక విధానాన్ని ప్రకటించాలని కోరుతున్నాము.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి